www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -191 ఆదివారం 22 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## ఢిల్లీ సిఎంగా అతిశీ ప్రమాణం

సీఎంగా ప్రమాణం చేయిచిన

లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా

ప్రమాణ స్వీకారానికి హాజరైన కేజ్రీవాల్

2లో.



## 28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము

రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

2లో.



# జమిలీ పేరుతో బిజెపి కుట్ర

## సీతారాం ఏచూరి సంస్మరణ సభలో రేవంత్ రెడ్డి

- ఏచూరి స్ఫూర్తితో జమిలీ ఎన్నికలను అడ్డుకుంటాం
- నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన నేత అతను
- బిజెపి జమిలీ పేరుతో కుట్రకు పాల్పడుతోంది
- దేశాన్ని కబలించేందుకే మోడీ జమిలీ రాగం
- ఈ సమయంలో ఏచూరి లేకపోవడం దురదృష్టం

రవీంద్రభారతిలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. చనిపోయాక కూడా ప్రజలకు ఉపయోగపడ్డ గొప్ప నేత సీతారం ఏచూరి అని కొనియాడారు.

2లో.

## అమృత్ పథకంలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి



- సీఎం బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు: కేటీఆర్
- అమృత్ పథకంలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతికి పాల్పడ్డారన్న కేటీఆర్
- సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపణ
- రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 విలువైన పనులు చేస్తుందా? అని నిలదీత

హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మున్సిపాలిటీల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు.

మిగతా 2లో.

## ప్రశ్నించడమే ఏచూరి తత్వం

- అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ
- నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నడిచిన కమ్యూనిస్ట్
- ఏచూరీతో మాబంధం రక్త సంబంధం
- రవీంద్రభారతి సంస్మరణలో పాల్గొన్న కెటిఆర్



హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి:
అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని బిఆర్ఎస్ నేతల కెటిఆర్ పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.

మిగతాది 2లో...

## నిరూపిస్తే రాజీనామా చేస్తా

- అమృత్ టెండర్లపై కెటిఆర్ దుష్ప్రచారం
- లేకుంటే కెటిఆర్ రాజీనామా చేస్తారా
- కెటిఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి:
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ.8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం. నిరూపించలేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? అని సవాల్ చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.8,888 కోట్ల టెండర్లు ఎవరు దక్కించుకున్నారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. టెండర్లను గత ప్రభుత్వమే రూ.3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలుగా పిలిచిందని వివరించారు. పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే గత ప్రభుత్వం ఈ టెండర్లను కట్టబెట్టిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కేవలం రూ.3,516 కోట్ల పనులకే టెండర్లు పిలిచింది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పేరు మీద రూ.39వేల కోట్ల ప్రజాధనం లూటీ చేశారు.

మిగతాది 2లో...



## మూసీ ప్రక్షాళన...

- భారీ సంఖ్యలో ఆక్రమణలను తొలగించనున్న హైడ్రా
- హైడ్రాకు ఆక్రమణల తొలగింపు బాధ్యతలు
- పునరావాసం కల్పించడంపై దృష్టి సారించిన ప్రభుత్వ
- 12 వేల ఆక్రమణలను గుర్తించిన ప్రభుత్వం

2లో.

## పీఏసీ సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్


- అసెంబ్లీ కమిటీ హాలులో పీఏసీ సమావేశం
- అరికెపూడి గాంధీని చైర్మన్‌గా నియమించడంపై బీఆర్ఎస్ నిరసన
- పీఏసీ ఎంపిక తీరును నిరసిస్తూ బహిష్కరించినట్లు వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి:
బీఆర్ఎస్ సభ్యులు పీఏసీ సమావేశాన్ని బహిష్కరించారు. తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాలులో పీఏసీ సమావేశం జరిగింది. పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు, పీఏసీ సభ్యులు హాజరయ్యారు. అయితే ఈ సమావేశాన్ని ప్రతిపక్షం బహిష్కరించింది. పార్టీ ఫిరాయించిన అరికెపూడి గాంధీని చైర్మన్‌గా నియమించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గాంధీ నియామకంపై మంత్రి శ్రీధర్ బాబును బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. పీఏసీ అధ్యక్ష పదవి ప్రతిపక్షానికి ఇవ్వాలని, కానీ బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పీఏసీ చైర్మన్ ఎంపిక తీరును నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించినట్లు బీఆర్ఎస్ నేత ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అప్రజాస్వామికంగా పీఏసీ చైర్మన్ ఎన్నిక జరిగిందన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

జలమయం అయిన లోతట్టు ప్రాంతాలు



4లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# జమిలీ పేరుతో బిజెపి కుట్ర

## సీతారాం ఏచూరి సంస్మరణ సభలో రేవంత్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి: కామ్రేడ్ ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటామని, పోరాడుతామని అన్నారు రేవంత్ రెడ్డి. జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలని బీజేపీ చూస్తున్న సమయంలో సీతారాం ఏచూరి మనకు దూరం కావడం అంతులేని అవేదనను మిగిల్చిందన్నారు.. హైదరాబాద్ రవీంద్ర భారతిలో నేడు జరిగిన సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరిపై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం రేవంత్ మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడ్ని అయ్యాక రెండు సార్లు కలిశానని తెలిపారు. సీతారాం ఏచూరితో మాట్లాడితే జైపాల్ రెడ్డితో మాట్లాడినట్టు ఉండేదన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడే వారు చాలా అరుదని తెలిపారు. నేను ఈ దేశానికి అంకితం అని చాలా మంది ఉపన్యాసాల్లో చెబుతుంటారు కానీ ఆచరణలో కాదన్నారు. జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలి అనుకున్నప్పుడు సీతారాం ఏచూరి లేకపోవడం తీరని లోటన్నారు. ఇక రాహుల్ గాంధీకి ఏచూరికి చాలా సన్నిహితంగా ఉంటారన్నారు. యుపిఎ -1,2 ఏర్పాటులో అనేక చట్టాలు తెచ్చినప్పుడు పేదలకు అనుకూలమైన నిర్ణయల్లో ఏచూరి పాత్ర ఎంతో ఉన్నదని అన్నారు రేవంత్ .

జమిలి ఎన్నికల ముసుగులో అధికారం కాపాడుకోవడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు రేవంత్.

జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలని బీజేపీ చూస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగ మార్పులు,.. సవరణలు విషయంలో బీజేపీ అవలంబిస్తున్న తీరు చూస్తున్నామన్నారు. యూనియన్ ఆఫ్ స్టేట్స్ స్పిరిట్ ను దెబ్బతీయాలని బీజేపీ చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలని రేవంత్ ఈ వేదికపై నుంచి అన్ని పార్టీలకు పిలుపు ఇచ్చారు. ఇక రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి రవణీత్ సింగ్ బిట్టు మాట్లాడిన మాటలపై మోదీ ఇప్పటికీ ఖండించలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతపై అసభ్య భాష మాట్లాడిన మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం మోదీ ఫాసిస్ట్ విధానాలకు నిదర్శనం అని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రశ్నించడమే ఏచూరి తత్వం

(మొదటి పేజి తరువాయి)

ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటకీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీ గుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి వెళ్లిపోయారు. పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కామ్రేడ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు.

ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది. అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుందనడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగలిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.

# అమృత్ పథకంలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి: కేటీఆర్

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ది చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు.

రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాలన్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు.

# ఢిల్లీ సిఎంగా అతిశీ ప్రమాణం

న్యూఢిల్లీ ,సెప్టెంబర్21ప్రజావినికిడి:

ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అతిశీతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, తదితరులు హాజరయ్యారు. గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లోట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణం చేశారు.

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కావడం తెలిసిందే. కొన్ని నెలలు తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్ ఇటీవలే బెయిల్ మీద విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఆయన తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో అతిశీ సీఎంగా ప్రమాణం చేశారు.అతిశీ కల్కాజీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె ఇంతకుముందు కేజ్రీవాల్ కేబినెట్‌లో ఏకైక మహిళా మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న జరిగిన పార్టీ శాసనసభ్యుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు అతిశీని సీఎంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా, ఢిల్లీ సీఎం పీఠం ఎక్కిన అతి పిన్న వయస్కురాలిగా అతిశీ ఘనత అందుకున్నారు.

# మూసీ ప్రక్షాళన...



హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి: హైదరాబాద్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఆక్రమణల తొలగింపు బాధ్యతలను హైడ్రాకు అప్పగించింది. రేపటి నుంచి ఆక్రమణలను తొలగించనున్నారు. మొదటి విడతగా నదీ గర్భంలోని ఆక్రమణలను తొలగిస్తారు. ఆ తర్వాత మిగతా వాటిని తొలగిస్తారు. ఈ నేపథ్యంలో ప్రజలకు పునరావాసం కల్పించడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈరోజు పిల్లిగుడిసెలులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించారు.వీటిని మూసీ పరివాహక ప్రాంతంలోని వారికి కేటాయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాంతంలో 12 వేల ఆక్రమణలను గుర్తించారు. నదీ ప్రక్షాళనలో భాగంగా 55 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ ఆక్రణలను తొలగించేందుకు హైడ్రాకు బాధ్యతలు అప్పగించారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ... మూసీ పరీవాహక ప్రజలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించనున్నట్లు చెప్పారు. మూసీ ప్రక్షాళన, పునఃనిర్మాణాన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. 55 కిలోమీటర్ల మేర మూసీ అభివృద్ధి పనులు సాగుతాయన్నారు.ఐ

## 28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

### నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము

### రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి: ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్‌ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్‌ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజ్గీ ÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నిరూపిస్తే రాజీనామా చేస్తా

(మొదటి పేజి తరువాయి)



విమర్శనాత్మకంగా ఉండే విమర్శలు చేయాలని కేటీఆర్‌కు సూచిస్తున్నట్లు వెల్లడించారు. ఆధారాలతో కూడిన విమర్శలు చేయాలి. ఖమ్మంలో నాపై పోటీ చేసిన ఉపేందర్‌రెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి ఒకటి దక్కించుకున్నారు. టెండర్లు వేయొద్దని ఏ కంపెనీని కూడా ప్రభుత్వంలోని పెద్దలు బెదిరించలేదు. మేం పిలిచిన రీ టెండర్లలో గతంకంటే రూ.54 కోట్లు తక్కువకే బిడ్లు వచ్చాయని మంత్రి పొంగులేటి వివరించారు.కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమృత్ పథకంలో రూ.8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ఒక వేళ కేటీఆర్ తన ఆరోపణలను నిరూపించకపోతే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. తన సవాల్ ను కేటీఆర్ స్వీకరిస్తే సెప్టెంబర్ 22న ఉదయం ఎక్కడికైనా వస్తానన్నారు. స్పీకర్ ఫార్మాట్లో ఇద్దరం రాజీనామా చేద్దాం అంటూ కేటీఆర్ కు సవాల్ విసిరారు పొంగులేటి. టెండర్లను గత సర్కారే 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలు పిలిచిందన్నారు పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే టెండర్లను కట్టబెట్టిందన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 22 సెప్టెంబర్ 2024

## గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా
# చిలుక మధుసూధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిలుక మధుసూధన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.చిలుక మధుసూదన్ రెడ్డి విద్యార్థి నాయకునిగా వివిధ హోదాల్లో పనిచేశారు.విద్యార్థి నాయకుడి హోదా నుండి ప్రస్తుతం పీసీసీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. చిలుక మధుసూదన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించింది.ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు,వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామినిచ్చారు.తనపై నమ్మకంతో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ప్రభుత్వ అధికార ప్రతినిధి వేం నరేందర్ రెడ్డిలకు చిలుక మధుసూదన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా
# పన్యాల జైపాల్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా యువజన కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పన్యాల జైపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.పన్యాల జైపాల్ రెడ్డి విద్యార్థి నేతగా,యువజన నాయకుడిగా,కాంగ్రెస్ పార్టీ నాయకులుగా వివిధ పదవుల్లో పనిచేశారు.పన్యాల జైపాల్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించింది.ఈ సందర్భంగా పన్యాల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్ల సహకారంతో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు,వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామినిచ్చారు.తనపై నమ్మకంతో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ప్రభుత్వ అధికార ప్రతినిధి వేం నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తదితరులకు పన్యాల జైపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

### గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి..
### వైస్ చైర్మన్ గా సిహెచ్ భాస్కరాచారి ని ఎన్నికైన సందర్భంగా
## మండల మాజీ ఎంపీపీ మాజీ కో ఆప్షన్ నెంబర్ మాజీ ఎంపీటీసీ ఘనంగా సన్మానం



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): అబ్దుల్లాపూర్మెట్మండలం మాజీ ఎంపీపీ క్యాంప్ ఆఫీస్ లో గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ గా సిహెచ్ భాస్కరాచారి. ఎన్నికైన సందర్భంగా ఘనంగా మాజీ ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కేసెట్టి వెంకటేష్ మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ గౌస్ పాషా, కలసి ఘనంగా సాల్వతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మునికుంట్ల శ్రీధర్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్క్రాప్ క్యూ సంస్థ ద్వారా రీ సైక్లింగ్..




ప్రజావినికిడి,(అంబర్ పేట్):
దేశంలోని ప్రతి రైల్వే స్టేషన్లో ప్రతి ఒక్క ప్యాసెంజర్ వాడే డ్రింకింగ్ వాటర్ బాటల్స్ గాని తాగిన టీ కప్పులను ఇతర ఏ వస్తువులను గాని స్క్రాప్ క్యూ సంస్థ ద్వారా వాటిని రీ సైక్లింగ్ చేసి వాయు కాలుష్య కార్బన్ తగ్గించి వస్తువును పునరుత్పత్తి చేసి రైల్వే స్టేషన్ లలో గాని ఇతర ప్రదేశాలలో అమ్మడం జరుగుతుందని హైదారాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ వెల్లడించారు. హైదారాబాద్ కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన స్క్రాప్ క్యూ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని రైల్వే మార్జిన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాల్లో మేకింగ్ ఇండియా స్టార్ట్ అప్ ఇండియా భాగంలో ఈ రీసైక్లింగ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్యాన్ని కాలుష్యరీత్యా ఎలాంటి కలుషిత బారిన పడకుండా ఉత్పత్తుల ద్వారా ప్రజలకు మేలు జరుగుతాయని తెలిపారు.ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీనియర్ డివిజనల్ కమిషనర్ మేనేజర్ డాక్టర్ అనిరుద్ పామార్జ్, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ కమల్ నాథ్,చీఫ్ మెడికల్ సూపరిండెంట్ కృష్ణవేణి,స్క్రాప్ క్యూ ఫౌండర్,సీఈవో వెంకట్ సుంకరి, స్క్రాప్ క్యూ కో ఫౌండర్ సివిఎస్ కిరణ్, స్క్రాప్ క్యూ బోర్డ్ మెంబర్ ఎంవికె దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్మార్ మల్లనను..సన్మానించిన..
## ఎల్బీనగర్ నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): శనివారం రోజు న క్యూ న్యూస్ అధిపతి గౌరవఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణుల పుట్టు పూర్వము మన పూర్వీకులైన నందవంశీయులు గురించి వారి పరిపాలన ఇప్పుడు మన కులస్తులు పరిపాలించుచున్న రాజకీయ నాయకుల చరిత్ర గురించి క్లుప్తముగా తన క్యూ న్యూస్ స్టూడియోలో మనకు అర్థమయ్యే విధంగా వివరించడం మన కులస్తులు సమిష్టిగా కృషి చేస్తే ఎలాంటి ఫలితము వస్తుందో కూడా వివరించినందుకు మన పూర్వపు నంద రాజవంశీయులు,చక్రవర్తులు ఎలా కాగలిగారు మనం కూడా ఆ విధముగా రాజకీయంగా ఎదగాలంటే వారి గురించి మన పూర్వీకుల గురించి ఒకసారి ఆలోచించి వారు చేసిన త్యాగాల ఫలితముగా మన కులస్తులు పోరాడాలని రాజకీయంగా ఎదగాలని అన్ని పదవులు అనుభవించాలని కోరుకున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న,బీసీ కులాలు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి రాజకీయంగా ఎదుగుదలకు ఎల్లవేళలా కృషి చేస్తున్న తీన్మార్ మల్లన్న ని వారి క్యూ న్యూస్ స్టూడియోలో శనివారం రోజు తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు రాచమళ్ళ బాలకృష్ణ ఆధ్వర్యంలో గౌరవ ఎల్బీనగర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘ వ్యవస్థాపక సీనియర్ నాయకులు ఆమంచ అంజయ్య సమక్షంలో ఘనముగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జె. రమేష్ జె.వెంకటేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,అనందాస్, చంద్రశేఖర్,ఎల్బీనగర్ నూతన అధ్యక్షులు, మంకాల,శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్,డి.కుమార్ యం.సురేష్ కుమార్ వి.గోవర్ధన్, జి.మధు, జే.తిరుపతయ్య, డాక్టర్ శ్రీనివాస్, తిరుమలేష్ మాంకాల శ్రీనాథ్,ఎం.ప్రసాద్ఎన్, శివకుమార్ ఎం. జగదీష్జే.సత్యనారాయణ కే. శ్రీశైలం ఏ.జగన్ అలాగే చాలామంది నాయకులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు తోటి కులస్తులకు ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలి..
## కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన అంబర్ పేట పద్మశాలి సంఘం నాయకులు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
నాటి నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడటమే కాకుండా ఏడవ నిజాం పైన బాంబు దాడి చేసి పోరాట ఉదృత స్వభావాన్ని వ్యక్త పరచిన తెలంగాణ ధీ శాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం నాయకులు కోరారు. నియోజకవర్గ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని శివం రోడ్డులోని న్యూ హాజం కాంప్లెక్స్ లో గల సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, అధ్యక్షులు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్ కుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్ తదితరులు మాట్లాడుతూ,మూడు తరాలను ముద్దాడిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నో అవకాశాలు వచ్చినా పదవులను చేపట్టకుండా పోరాడిన ఏకైక వ్యక్తి బాపూజీ అని కొరియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చల్లని చలిలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 95 ఏళ్ల వయసులో దీక్షకు భూనిన వ్యక్తి అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత రత్న బిరుదును ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య,గంగిశెట్టి సత్తయ్య, సలహాదారుడు నక్క రమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు పెద్ద బొమ్మ మధుసూదన్,తీగల నరేందర్,బాగ్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు కడిగే శ్రీనివాస్,ఇడెం యాదగిరి,మహిళా నాయకురాలు భోగ నీరజ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాధనే
## బాపూజీకి మనమిచ్చే ఘన నివాళి..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో కాచిగూడలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణవివిధ పార్టీల ప్రముఖులు, ఉద్యమకారులు, బాపూజీ అనుయాయులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణా రాష్ట్రంలో పరిపాలన బాపూజీ ఆశయాలకు విరుద్ధంగా కొనసాగుతుందని పలువురు విచారం వ్యక్తం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నిఖార్సయిన తెలంగాణ వాది, స్వాతంత్ర సమరయోధులు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ,సబ్బండ వర్గాలు సౌఖ్యంగా జీవించడానికి తన స్వగృహమైన జలదృశ్యాన్ని తెరాస పార్టీ ఆవిర్భావానికి అంకితమివ్వడం బాపూజీ దార్శనికతను, ధైర్యాన్ని ప్రతిభింభిస్తున్నదని అన్నారు.కానీ నేడు తెలంగాణ ఆవిర్భావం తరువాత సామాజిక పరిస్థితులు అందుకు భిన్నంగా కొనసాగుతున్నాయని మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా అణచివేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గుజ్జ సత్యం మాట్లాడుతూ,విద్య, వైద్యం సామాజిక, ఆర్థిక,రాజకీయ అవకాశాలు ప్రజలందరికీ సమాన నిష్పత్తిలో లభించినప్పుడే సంపూర్ణ తెలంగాణ సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ,జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ విద్యార్థి నాయకుడు రామకృష్ణ,జిల్లంపల్లి అంజి సతీష్,మురళి కృష్ణ,సురేష్ పండరినాథ్,శ్రీకాంత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్, సూర్యనారాయణ, జానయ్య,ఎల్లయ్య పలువురు పద్మశాలి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 2024 యెహోవా సాక్షుల ప్రాదేశిక సమావేశం..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ లో కొంపల్లి లోని హైందవ గౌరిక్ కన్వెన్షన్ సెంటర్ లో సెప్టెంబర్ 20 నుండి 22 వరకు జరుతాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాలనుండి దాదాపు 2500 మంది హాజరుఅవుతున్నారు. ప్రతీరోజు చెడు వార్తలతో నిండి ఉన్న ఈరోజుల్లో మంచి వార్త ఎందుకు అవసరం అనే దానిపై ప్రోగామ్ డిజైన్ చేయబడింది. పిల్లలు,పెద్దలు, కుటుంబాలు పాజిటివ్ గాఎలా ఆలోచించాలో ఈ సమావేశం సహాయం చేస్తుంది. అని సమావేశ కోఆర్డినేటర్ ఇసాక్ బెన్ని చెప్పారు.భారత దేశంలో 48 కన్వెన్షన్లు నిర్వహిస్తున్నట్లు సువార్త పుస్తకాల్లో యేసు కథ:ఎపిసోడ్ 1 వీడియో డ్రామా ఈ సమావేశానికి హైలైట్ అని యెహోవా సాక్షుల స్థానిక ప్రతినిధి కె. వినోద్ కుమార్ చెప్పారు.ఈ సమావేశం ఆదివారం తో ముగుస్తాయి.





# దైవంతో చెలగాటం వద్దు..

◆భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు పద్మారెడ్డి..
◆తిరుపతి లడ్డూ వివాదంపై"పద్మా రెడ్డి"వ్యాఖ్యలు..
◆వినాశకాలే విపరీత బుద్ధి అంటూ లడ్డు వివాదంపై అభిప్రాయం..

ప్రజావినికిడి,(నాగోల్):
ఈ ప్రపంచంలోనే అత్యంత భక్తి, ప్రవత్తులతో కొలిచే కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలతో తయారు చేసిన కల్తీ నెయ్యి వ్యవహారం ఎంతో బాధాకరమని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు పద్మా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డు తయారీకి సంబంధించి వివాదం ఏర్పడడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.దేవుడి ప్రసాదాన్ని కోట్లాదిమంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడం సరికాదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రతి ఒక్కరు పూజిస్తారని తిరుపతి లడ్డు ఎంతో ప్రతిష్టాత్మకమైనదని పేర్కొన్నారు.అలాంటి లడ్డూను కల్తీ చేసి భక్తులకు విక్రయించడం ఎంత మాత్రం క్షమార్హం కాదని పద్మా రెడ్డి పేర్కొన్నారు.ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే ఎవరు బాగుపడరని, వినాశకాలే విపరీత బుద్ధి అని,బహుశా అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ భారీ మూల్యం చెల్లించుకున్నారని 151 సీట్లకు గాను కేవలం 11 సీట్లు మాత్రమే అపార్టీ కి వచ్చాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజకీయాలు, వ్యాపారాలు, కాంట్రాక్టులు ఇవి నిత్య కృత్యమేనని సహజ సిద్ధమేనని కానీ దేవుడితో రాజకీయాలు దేవుడిపై కాంట్రాక్టులు వ్యాపారాలు చేస్తే సర్వనాశనం కాక తప్పదని హెచ్చరించారు. తిరుపతి వ్యవహారంలో తలెత్తిన ఈ వివాదం ఒక భక్తురాలిగా తనను కూడా ఎంతో కలచివేసిందని పద్మా రెడ్డి వివరించారు. ఇలాంటి తప్పుడు పద్ధతులపై సంబంధిత ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామీ తో పెట్టుకుంటే ఎవరూ బాగుపడరని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

**తెలంగాణ ఉద్యమకారుడు నక్కల వెంకటేష్ గౌడ్ దంపతుల అన్న వితరణ..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణ తెలంగాణ ఉద్యమకారుడు నక్కల వెంకటేష్ గౌడ్ దంపతులుఅన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.నక్కల వెంకటేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా అన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుడి నిర్వాహకులు భూపాల్ తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని,ప్రతి శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ద

**పెద్దగోల్కొండ అంబేద్కర్ యువజన సంఘం లడ్డూను**

# 51 వేలకు యాభై ఒకటి వేలకు కైవసం చేసుకున్న దేశపాగ రాజు..

**లడ్డుని దక్కించుకోవడం సంతోషంగా ఉంది దేశపాగరాజు..**



ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 21, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పెద్దగోల్కొండ పరిధిలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి లడ్డూని పెద్ద గోల్కొండ గ్రామ బిజెపి నాయకులు దేశపాగ రాజు శనివారం రోజున జరిగిన వేలం పాటలు లడ్డూని దేశపాగ రాజు కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయకుని ప్రత్యేక పూజల తర్వాత నిమజ్జనానికి తరలి వెళ్లారు.ఈ సందర్భంగా దేశపాగ రాజు మాట్లాడుతూ, వినాయకుని లడ్డూను తీసుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బోయిని రవీందర్,ఆనెగోని శ్రీకాంత్ గౌడ్,కే.సాయి, వేపచెట్టు యాదగిరి, డి.రమేష్, శ్రీకాంత్, అర్జున్,లవ కుమార్, ప్రభాకర్,భాను,నాని, బబ్బులు,కార్తీక్, మహి,శివ,సుక్కు, టిల్లు గ్రామ పెద్ద,మహిళాలు పెద్ద ఏతున్న నిమజ్జనం కార్యక్రమం లో పాల్గొన్నారు.

# చదువుపై శ్రద్ధ పెట్టి ఉత్తమ విద్యార్థులుగా రాణించాలి..

**విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలి..**


**ప్రతిభ కనపరచిన విద్యార్థులకు వెండి పతకం ప్రశంస పత్రం అందజేసిన**

**మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి..**

**తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత..**

**జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బొందుగుల సురేష్ రెడ్డి..**

**వెదిరె శకుంతలదేవి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి..**



ప్రజావినికిడి,(భూదాన్ పోచంపల్లి):
సెప్టెంబర్ 21,విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి,తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత అన్నారు.భూదాన్ పోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్, పదవ తరగతుల విద్యార్థులకు (2023-2024) 10 జిపిఏ,ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు కళాశాలల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారికి ఐఐటీ,నీట్ జాతీయ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థుల తడక కల్పన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వెండి పతకం తో పాటు ప్రశంస పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి,తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బొందుగుల సురేష్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధి రాపోలు జ్ఞానేశ్వర్,తడక యాదగిరి చేతుల మీదుగా అందజేశారు.మొత్తం పదిహేను పాఠశాలల విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఉత్తమ విద్యార్థులుగా అటు తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని



కోరారు.సమాజంలో గొప్ప పేరు ప్రఖ్యాతలు విద్యతోనే వస్తాయని వారన్నారు. విద్యార్థులు నిర్లక్ష్యం చేయకుండా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడక యాదగిరి,పట్నం కృష్ణ కుమార్,చిక్క చంద్రమోహన్,దోర్నాల శ్రీనివాస్,రుద్ర పాండురంగం పంతులు, నాగభూషణరావు,కడవేరు వెంకటేశ్, నామని భాస్కర్,రావుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

**అధికారులకు సూచనలు చేసిన మంత్రి పొన్నం**

హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి: హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడంతో నాళాల వద్ద వరద ప్రవాహం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. మాన్ హోల్స్ వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో హైదరాబాద్ మహానగరంలో వచ్చే రెండు గంటల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, విద్యుత్ ,పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు , ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ,ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ఉండడంతో పాటు , ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని అధికారులను అలర్ట్ చేశారు. హైదరాబాద్ లో భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు.

# ఘనంగా వినాయక నిమర్జనం వేడుకలు..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న:ఓబీసీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ అంబాల మల్లేష్ గౌడ్..**





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ లోని శ్రీనివాస కాలనీ యూత్ అసోసియేషన్,భరత్ నగర్ పేజ్ 2 ఆధ్వర్యంలో వినాయకుడి నిమర్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆట పాటలతో నృత్య ప్రదర్శన చేస్తు వినాయకుడి ఊరేగింపు కొనసాగించారు.ఈ కార్యక్రమంలో శివ గంగా కాలనీ మాజీ అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి వేడుకలు యావత్ భారతదేశం మొత్తం ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఇలాంటి సాంప్రదాయంను భవిష్యత్ తారలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఏ కార్యక్రమం చేపట్టిన మొదటగా వినాయకుడినే పూజిస్తారన్నారు.ప్రజలందరూ గణనాథుడి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో భరత్ నగర్ ఫేస్ టు కాలనీ మాజీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,శ్రీనివాస కాలనీ మాజీ అధ్యక్షుడు గాలయ్య,శ్రీనివాస్ గౌడ్ యూత్ సభ్యులు కొత్త రామ్చరణ్ గౌడ్,సంపత్ గౌడ్,చిన్న,బాలు గౌడ్, పవన్,శ్రీసాయి,శివ, చింటూ,తరుణ్ కుమార్ గౌడ్,విఘ్నేష్ ప్రేమ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

## జలమయం అయిన లోతట్టు ప్రాంతాలు





హైదరాబాద్,సెప్టెంబర్21ప్రజావినికిడి: : భాగ్యనగరంలో భారీ వర్షం పడుతోంది. నగరంలో కుండపోతగా వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం ధాటికి లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడుతోంది. వర్షం ధాటికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయారు.
కోఠి, బషీర్‌బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి, నారాయణగూడ, ముషీరాబాద్, సికింద్రాబాద్, హిమాయత్ నగర్, ముషీరాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడ, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కంటోన్మెంట్, నాగోల్, తార్నాక, నాంపల్లి, లక్డీ కపూల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్ట్రిక్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఇక ఆఫీస్‌ల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం కురుస్తుండటంతో ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. వర్షం కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు.నగర వ్యాప్తంగా మరో గంట పాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ వాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలకు జీహెచ్ఎంసీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఎవరు బయటికి రావద్దంటూ జీహెచ్ఎంసీ హెచ్చరించింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రాచకొండలో భారీగా డ్రగ్స్ పట్టివేత

## హాష్ ఆయిల్, గంజాయి చాక్లెట్లు రాచకొండ ఎస్ఓటి పోలీసులు స్వాధీనం



హైదరాబాద్,సెప్టెంబర్21(ప్రజావినికిడి:
రెండు వేర్వేరు కేసుల్లో హాష్ ఆయిల్, గంజాయి చాక్లెట్లను రాచకొండ ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మీర్‌పేట పరిధిలో నలుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2.5 లీటర్ల హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. ఆదిభట్ల పరిధిలో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న నిందితుడిని అరెస్టు చేశారు. అతడి నుంచి 3.8 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఎల్‌బి నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హైదరాబాద్, సైదాబాద్‌కు చెందిన వూట్లా రంజిత్ కుమార్ అలియాస్ నిఖిల్ అలియాస్ చోటు అలియాస్ లడ్డు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వరంగల్ జిల్లా, నెల్లికుదురు మండలం, చిన్నముప్పారం గ్రామానికి చెందిన బొల్లం సాయినితిన్ అలియాస్ సిద్దు విద్యార్థి, అచ్చంపేటకు చెందిన బాచు నరేంద్ర చదువుకుంటున్నాడు. ఎల్‌బి నగర్‌కు చెందిన బోయిన్‌పల్లి సాయికృష్ణ కలిసి హాష్ ఆయిల్ విక్రయిస్తున్నారు.
ఎపికి చెందిన సాయి వీరికి హాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్నాడు. వ్యసనాలకు బానిసగా మారిన నిందితులు హాష్ ఆయిల్‌ను విక్రయించి డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేశారు. రంజిత్ మిగతా వారు స్నేహితులు కావడంతో ఫిబ్రవరి24,2024లో అరకు వెళ్లి అక్కడ హాష్ ఆయిల్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరానికి తీసుకుని వస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది అరెస్టు చేసి జైలుకు పంపించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత నిందితులు మళ్లీ ఎపిలోని అన్నవరం వెళ్లి హాష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి మీర్‌పేటకు తీసుకుని వచ్చి అవసరం ఉన్నవారికి విక్రయిస్తున్నారు. ఈ విషయం ఎల్‌బి నగర్ ఎస్ఓటి, మీర్‌పేట పోలీసులకు తెలియడంతో దాడి చేసి పట్టుకున్నారు. నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న బీహార్ రాష్ట్రం, సమస్తిపూర్, సారంగపూర్, తీస్‌వార సూర్యాపూర్‌కు చెందిన సంతోష్‌కుమార్‌ను అరెస్టు చేశారు.
సంతోష్ కుమార్ కూలీ పనికోసం నగరానికి వచ్చి మహేశ్వరంలో ఉంటున్నాడు. బీహార్‌కు వెళ్లినప్పుడు అక్కడ గంజాయి చాక్లెట్లు కొనుగోలు చేసి తీసుకుని వచ్చి ఇక్కడ పనిచేస్తున్న కూలీలకు విక్రయిస్తున్నాడు. ఆగస్టులో బీహార్ రాష్ట్రానికి వెళ్లిన నిందితుడు 19ప్యాకెట్ల గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేసి తీసుకుని వచ్చాడు. అవసరం ఉన్న వారికి రూ.30లకు ఒక చాక్లెట్‌ను విక్రయిస్తున్నాడు. ఈ విషయం మహేశ్వరం ఎస్ఓటి, ఆదిబట్ల పోలీసులకు తెలియడంతో దాడి చేసి అరెస్టు చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.


# మతమార్పిడి చేసుకున్న నేతల వల్లే ఈ పరిస్థితి:

**తిరుపతి లడ్డూ వ్యవహారంపై మాధవీలత వ్యాఖ్యలు**

**తిరుమల లడ్డు వివాదంపై సంచలన వ్యాఖ్యలు చేసిన మాధవిలత**

**ఈ వ్యవహారాన్ని అత్యాచారంతో పోల్చిన మాధవి లత**

**నిజం తెలిసే వరకు పోరాడతానన్న మాధవి**



హైదరాబాద్,సెప్టెంబర్21(ప్రజావినికిడి:
సాక్షాత్తు వైకుంఠ వాసుడే మనకోసం కొలువైన దివ్య క్షేత్రం తిరుమల అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రపంచంలోనే అత్యధిక ఆదాయం పొందుతున్న క్షేత్రం కూడా తిరుమలే. అటువంటి క్షేత్రంలో భగవంతుని ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వ్యవహారంపై తాజాగా తెలంగాణ బీజేపీ మహిళా నేత మాధవీలత స్పందించారు.
ఇప్పటికైనా ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి స్పందించాలని కోరారు. కేంద్రంలో ఉన్న మంత్రులు ఈ వ్యవహారంపై స్పందించి సీబీఐ విచారణ జరిపించాలని మాధవీలత విజ్ఞప్తి చేశారు. "మతమార్పిడి చేసుకున్న నాయకులు పరిపాలించడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చింది. వాళ్లకి సంబంధించిన మందిరాల్లో హిందువులని నియమించుకుంటారా... అలాంటివి ఏమీ ఉండవు కదా, మరి హిందూ దేవాలయాల్లో అలాంటి వారు ఎలా నియమించబడుతున్నారు? ఈ విషయంపై హిందువులందరూ కలిసి పోరాడాలి. ఎవరు వదిలిపెట్టినా ఈ విషయంలో నిజం తేలే వరకు నేను వదిలిపెట్టను" అని మాధవీలత స్పష్టం చేశారు.
"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన అపచారం మాటల్లో కూడా దాన్ని ప్రకటించలేనంత దౌర్భాగ్య పరిస్థితి అది. సాక్షాత్తు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి అందజేస్తున్న ప్రసాదం జంతువుల మాంసంలో నుంచి వెలువడిన కొవ్వు పదార్థంతో చేయడం అంటే... ఈ జన్మకి ఇంతకన్నా పాపాన్ని అంట కట్టుకోవడం ఇంకోటి ఉండదు. అందరం కూడా ఆ ప్రసాదాన్ని స్వీకరిస్తున్నాం అనే కంటే ఆ ప్రసాదాన్ని భక్షిస్తున్నాం అనడం సబబుగా ఉంటుందేమో. జంతువుల కొవ్వుతో కల్తీ చేసిన తర్వాత... ప్రసాదాన్ని తింటున్నాం అనే మాట నేను అనలేకపోతున్నాను. భక్షించే పరిస్థితికి తీసుకువచ్చారు. ఇన్ని వేలమంది, కోట్ల మంది హైందవుల నమ్మకాన్ని భక్తిని అడ్డం పెట్టుకొని మోసం చేయాలనుకున్న ఆ దుర్మార్గులు ఎవరో కానీ పరమేశ్వరుడు వారికి పుట్టగతులు లేకుండా చేస్తాడు. వాళ్ళు ఎవరన్నది తేలాల్సిందే" అని మాధవీలత పేర్కొన్నారు.

# శ్రీవారి ఆలయంలో మహా శాంతి యాగం



తిరుమల సెప్టెంబర్21(ప్రజావినికిడి:
ఏపీలోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల లడ్డూపై వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై స్పందించిన ఏపీ ప్రభుత్వం దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని టీటీడీ ఈవోను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ఆయన శనివారం సాయంత్రం ఏపీ సీఎం చంద్రబాబును కలిసి నివేదిక అందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ అంశంపై రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు స్పందిస్తున్నాయి. ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం స్పందించిన సీఎం చంద్రబాబు దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవో శ్యామలరావును ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులతో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. తిరుమల దేవస్థాన పరిపాలన భవనంలో ఆగమ సలహాదారులు, ఉన్నతాధికారులతో ఆయన భేటీ అయ్యారు. తిరుమల ఆలయశుద్ధి, సంప్రోక్షణ చేపట్టాలని నిర్ణయం తీసుకోనున్నారు. ధార్మిక పరిషత్ పెద్దల సూచనల మేరకు ముందుకు వెళ్లాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు కల్తీ నెయ్యి వ్యవహారంపై దేవాదాయశాఖ కూడా అప్రమత్తమైంది.

**శ్రీవారి ఆలయంలో మహా శాంతి యాగం :**

శ్రీవారి లడ్డూ కల్తీ దుమారం కొనసాగుతోన్న వేళ తిరుమల పవిత్రతను కాపాడే అంశంపై అత్యవసరంగా సమావేశమైన టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి లోని టిటిడి పరిపాలన భవనంలో ఆగమ సలహాదారులు, ఉన్నతాధికారులతో ఈవో శ్యామల రావు భేటీ అయ్యారు. లడ్డూ అపవిత్రత నేపథ్యంలో సంప్రోక్షణపై ప్రధాన అర్చకుడు, ఆగమ పండితులతో ఈవో చర్చించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు శ్రీవారి ఆలయంలో మహా శాంతి యాగం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**తిరుమల లడ్డూకు మళ్లీ నందిని సువాసన :**

పవిత్రమైన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై లడ్డూ తయారీలో నందిని నెయ్యినే వినియోగించాలని నిర్ణయించారు. కిలో నెయ్యి రూ.478గా ధర నిర్ణయించారు. గత 20 ఏళ్లుగా నెయ్యి సరఫరా చేస్తున్న నందిని సంస్థ 2022-23లో ధరల సమస్యతో తిరుపతికి నెయ్యి సరఫరా నిలిపివేసింది. తాజాగా టీటీడీ నందిని సంస్థకు నెయ్యి సరఫరా చేయాలని సప్లై ఆర్డర్ ఇచ్చింది. ఫలితంగా తిరుమల లడ్డూలో నందిని నెయ్యి సువాసన రానుంది.

**తిరుమల లడ్డూ ఘటనపై ఎస్పీకి ఫిర్యాదు :**

తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీ ఘటన నేపథ్యంలో తిరుపతి జనసేన ఇంఛార్జ్ కిరణ్ రాయల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తిరుమల పవిత్రతను, ప్రసాదాన్ని వైఎస్సార్సీపీ నేతలు అపవిత్రం చేశారని కిరణ్ రాయల్ మండిపడ్డారు. ఇందులో భాగంగా జగన్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేశారని మండిపడ్డారు. ఆలయాన్ని, పోటును సంప్రోక్షణ చేయాలని తెలిపారు. కల్తీ నెయ్యి కొనుగోళ్ల వ్యవహారంలో మాజీ ఈవో ధర్మారెడ్డి కీలకమని చెప్పారు. ఈ వ్యవహారంలో మాజీ ఛైర్మన్, టీటీడీ ఉన్నతాధికారులను అరెస్ట్ చేయాలని ఆయన కోరారు.

**భక్తుల సెంటిమెంట్ కు అంత్యంత ప్రాధాన్యత ఇస్తాం : సిఎం చంద్రబాబు నాయుడు**

దేవాలయాల పవిత్ర, భక్తుల సెంటిమెంట్ ను కాపాడేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి మతానికి కొన్ని సాంప్రదాయాలు, కట్టుబాట్లు ఉంటాయని, ప్రభుత్వం వాటి కాపాడాల్సిన అవసరం ఉంటుందని సిఎం అన్నారు. ప్రజల మనోభావాలు అంటే లెక్కలేకుండా గత ప్రభుత్వం వ్యవహరించిందని, శ్రీవారి లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో రివర్స్ టెండర్లు ఏంటని ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సందర్శకుల నుంచి వినతులు తీసుకునేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు ముచ్చటించారు. తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై తన అభిప్రాయాలు, తీసుకునే చర్యలు వివరించారు. సిఎం చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయన్నారు. వైసీపీ నాయకులు నేరాలు చేసి ఎదురుదాడి, బుకాయింపు, ఫేక్ ప్రచారం అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నారు తప్ప బాధ్యత అనేది లేదన్నారు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్ తో పోల్చానని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# రోడ్డు ప్రమాదం గాయపడ్డ కాంగ్రెస్ నాయకులు బండి కుమార్

**- పరామర్శించిన మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి**



రాయపర్తి,,సెప్టెంబర్21(ప్రజావినికిడి: రాయపర్తి మండలం పేరికెడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ సందర్భంగా వరంగల్ సత్య హాస్పిటల్ లో వారు చికిత్స పొందుతున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి క్షతగాత్రుని పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య నాయక్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల ముఖ్య నాయకులు ఉల్లెంగుల నర్సయ్య, రాయపర్తి టౌన్ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి స్వచ్ఛమైన ఆవు నెయ్యి అందిస్తాం : తెలంగాణ విజయ డెయిరీ



హైదరాబాద్,సెప్టెంబర్21(ప్రజావినికిడి:
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కోసం తాము స్వచ్ఛమైన ఆవు పాలు, నెయ్యి తదితర పాల ఉత్పత్తులను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ విజయ డెయిరీ వెల్లడించింది. ఈ మేరకు టీటీడీ ఈవో శ్యామలరావుకు తెలంగాణ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి సబ్యసాచి ఘోష్ లేఖ రాశారు. శ్రీవారికి టీటీడీ సమర్పించే నైవేద్యాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన పాలు, నెయ్యి, ఇతర పదార్థాలను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పాలు, పెరుగు ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డెయిరీ సంస్థ ప్రసిద్ధి చెందిందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, విలువైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్ర విజయ డెయిరీ కలిగి ఉందన్నారు.

# ప్రభుత్వ దవాఖాన్లలో 842 యోగా ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్,సెప్టెంబర్21(ప్రజావినికిడి:
ప్రభుత్వ దవాఖాన్లలో 842 యోగా ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 421 పోస్టులను మేల్ అభ్యర్థులతో, మరో 421 పోస్టులను ఫీమేల్ అభ్యర్థులను భర్తీ చేయనున్నట్టు పేర్కొంది. ఈ పోస్టులను కాంట్రాక్ట్ బేసిస్‌లో భర్తీ చేస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మేల్ యోగా ఇన్‌స్ట్రక్టర్లు నెలకు కనీసం 32 యోగా సెషన్లకు అటెండ్ కావాలని, ఫీమేల్ యోగా ఇన్‌స్ట్రక్టర్లు నెలకు కనీసం 20 యోగా సెషన్లకు అటెండ్ కావాలని పేర్కొన్నారు. ప్రతి సెషన్ గంట సేపు ఉంటుందని, ఒక్కో సెషన్‌కు రూ.250 చొప్పున రెమ్యునరేషన్ చెల్లిస్తామని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు అటెండ్ కావాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఆయుష్ హెడ్ క్వార్టర్స్‌లో ఇంటర్వ్యూలు జరగనున్నాయి. ఈ నెల 24న ఆదిలాబాద్, హైదరాబాద్, 25న నిజామాబాద్, 26న మెదక్, రంగారెడ్డి, 27న వరంగల్, నల్గొండ,28న కరీంనగర్, 30వ తేదీన ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లా హెడ్ క్వార్టర్ హాస్పిటల్‌లో ఇంటర్వ్యూలు జరగనున్నాయి. పూర్తి వివరాల కోసంhttps://ayush.telangana.gov.in/ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడికి పాల్పడితే కఠిన చర్యలు : టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్



హైదరాబాద్,సెప్టెంబర్21(ప్రజావినికిడి:
ఆర్టీసీ సిబ్బందిపై దాడికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. కుషాయిగూడ డిపోకు చెందిన డ్రైవర్ గణేశ్‌పై ఇటీవల దాడి జరిగింది. తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతనిని సజ్జనార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సంస్థ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్య సాయం అందించాలని వైద్యులను కోరారు. అఫ్జల్ గంజ్ నుంచి ఘట్‌కేసర్ వైపునకు వెళుతున్న మెట్రో బస్సులో గణేశ్ డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. నిన్న ఉస్మానియా యూనివర్సిటీ వై జంక్షన్ వద్ద కొంతమంది వ్యక్తులు అతనిపై దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులు కలిసి గణేశ్‌ను తీవ్రంగా కొట్టారు. అపస్మారకస్థితిలోకి వెళ్లిన గణేశ్‌ను తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిలో చేర్చి, చికిత్స అందిస్తున్నారు.
ఈ ఘటనపై సజ్జనార్ మాట్లాడుతూ... ఈ విషయంలో తమ సిబ్బంది తప్పు లేదని, బైక్‌లపై వచ్చిన వారు ఉద్దేశపూర్వకంగా దాడికి పాల్పడ్డారన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసిన వెంటనే హైదరాబాద్ కమిషనరేట్, ఓయూ పోలీసులు స్పందించారని తెలిపారు. దుండగులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తమ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమన్నారు. సిబ్బందిపై దాడికి పాల్పడితే యాజమాన్యం సహించదన్నారు.




# ఆది హీరోగా సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'

తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంటుందన్న విషయం తెలిసిందే. అయితే తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న మరో పాన్ ఇండియా సూపర్ డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించి ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్ అందరిలోనూ ఉత్కంఠను ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ఎ÷–లాన్ చేస్తున్నాం. ఈ దీపావళి సీజన్‌లో ఫ్యామిలీ చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.

# దేవర స్పెషల్ షోలకు అనుమతి

## ఎపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎన్టీఆర్




ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'జాన్వీకపూర్ కథానాయిక కాగా సైఫ్ అలీఖాన్ కీలక పాత్ర పోషించారు. ఈ నెల 27న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ అభిమానులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రత్యేక షోలకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. టికెట్ ధరలు, స్పెషల్ షోల విషయంపై ఇటీవల 'దేవర' టీమ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని సంప్రదించింది. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ తాజాగా జీవో విడుదల చేసింది. ఈమేరకు తొలిరోజు అర్ధరాత్రి 12 గంటల షోతో పాటు ఆరు ఆటలకు అనుమతిచ్చింది. 28వ తేదీ నుంచి ఐదు ఆటలకు పర్మిషన్ ఇచ్చింది. అలాగే టికెట్ ధరలను సైతం పెంచుకోవడానికి వెసులుబాటు కల్పించింది. సింగిల్ స్క్రీన్స్‌లో జీఎస్టీతో కలిసి అప్పర్ క్లాస్ రూ.110, లోవర్ క్లాస్ రూ.60, మల్టీప్లెక్స్ థియేటర్స్‌లో రూ.135 వరకూ పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. మరోవైపు తెలంగాణలోనూ స్పెషల్ షోలకు ప్రభుత్వం ఓకే చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. తొలిరోజు అర్ధరాత్రి 1 గంట షోకు అనుమతివ్వడంతో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు అంగీకరించారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంచుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. స్పెషల్ షోలకు అనుమతించడంతో సీఎం చంద్రబాబునాయుడు.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి నటుడు ఎన్టీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలుగు సినిమాకు సహకారం అందిస్తున్న మీకు కృతజ్ఞతలు. సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేశ్‌గారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

# నటీమణులు ధైర్యంగా ఉండాలి

## ఐశ్వర్య రాజేశ్



జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ వైరల్‌గా మారిన తరుణంలో చిత్ర పరిశ్రమలో వేధింపులపై నటి ఐశ్వర్య రాజేశ్ స్పందించారు. నటీమణులు ధైర్యంగా ఉండాలని తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. నేను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి దాదాపు 12 ఏళ్లు అవుతోంది. కాలానుగుణంగా ఎన్నో మార్పులు జరిగాయి. చిత్ర పరిశ్రమలో నేను ఎలాంటి వేధింపులు ఎదుర్కోలేదు. వేధింపులకు పాల్పడిన దోషులకు సరైన శిక్ష పడాలి. చిత్ర పరిశ్రమకు సంబంధించి మహిళలకు నేను ఇచ్చే సలహా ఒక్కటే. మీరు ధైర్యంగా ఉండండి. చొరవ తీసుకోవాలని ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే స్పందించండి. గట్టిగా మీ స్వరాన్ని వినిపించండని తెలిపారు. అవుట్‌డోర్ షూట్స్‌కు వెళ్లినప్పుడు సరైన వసతుల్లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని.. టాయిలెట్స్ కూడా సరిగ్గా ఉండటం లేదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడేళ్లపాటు శ్రమించి జస్టిస్ హేమ కమిటీ ఓ నివేదికను సిద్ధం చేసింది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండీషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇదేతరహా కమిటీని అన్ని చిత్ర పరిశ్రమల్లో ఏర్పాటుచేయాలని నటీనటులు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే నటి రోహిణి అధ్యక్షతన కోలీవుడ్‌లో ఓ కమిటీ ఏర్పాటు అయింది. వేధింపులు ఎదురయ్యాయని ఎవరైనా తమ వద్దకువస్తే.. ఆ ఫిర్యాదును సైబర్ పోలీస్ విభాగానికి అందజేస్తామని రోహిణి తెలిపారు. దోషిగా తేలినవారిని దాదాపు ఐదేళ్లు కోలీవుడ్ నుంచి బ్యాన్ చేస్తామని అన్నారు.



# వెంకటేశ్ మూవీ సెట్‌లో బాలయ్య సందడి

విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం చేస్తున్న సినిమా సెట్స్‌లో 'భగవంత్ కేసరి' బాలయ్య సందడి చేశారు. బాలయ్యతో 'భగవంత్ కేసరి' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి చేస్తున్న చిత్రం వెంకీఅనిల్3. అందుకే 'భగవంత్ కేసరి' సందడి చేశారని పేర్కొనడం జరిగింది. విక్టరీ వెంకటేష్ , బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌ల సెన్సేషనల్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న క్రేజీ ఎంటర్‌టైనర్ వెంకీఅనిల్3. ఇటీవల పొల్లాచ్చిలో లెన్తీ, క్రూసియల్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. ప్రస్తుతం హైదరాబాద్‌లోని షెడ్యూల్ ప్రారంభించుకుంది. వెంకటేష్‌తో పాటు ప్రముఖ నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. ÷ూజాగా ఈ సెట్స్‌లోకి ప్రత్యేక అతిథి వచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. లేటెస్ట్ షెడ్యూల్‌లో నటసింహం నందమూరి బాలకృష్ణ వెంకీఅనిల్3 సెట్స్‌లో సందడి చేశారు. ఈ ఆన్-లొకేషన్ స్టిల్స్‌లో బాలకృష్ణ, వెంకటేష్, అనిల్ రావిపూడి మధ్య సోదరభావం చూడటం డిలైట్ ఫుల్‌గా వుంది. బాలయ్య రాకతో టీం చాలా థ్రిల్ అయ్యింది. బాలకృష్ణ, వెంకటేష్ మంచి స్నేహితులనే విషయం తెలిసిందే. అనిల్ రావిపూడి ఆల్-టైమ్ హిట్ 'భగవంత్ కేసరి'ని రూపొందించారు. ఈ మూవీ ఇటీవల ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. ప్రస్తుతం వెంకీమామ సెట్స్‌లో బాలయ్య ఉన్న పిక్స్ వైరల్ అవుతున్నాయి.వెంకీఅనిల్3 చిత్రంలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్‌గా కనిపించనుంది. ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామాని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా.. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనింగ్, తమ్మిరాజు ఎడిటింగ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో -రైటర్స్. వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్. ఈ సినిమాని 2025 సంక్రాంతి సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో 'గేమ్ చేంజర్' లో నటిస్తున్న రామ్ చరణ్... బుచ్చిబాబు సానా దర్శకత్వంలో సినిమాను కూడా పట్టాలెక్కించేశారు. 'గేమ్ చేంజర్' లో తన షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలోని సినిమా కోసం సన్నద్ధమవుతున్నారు. తాజాగా, ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ నగరంలోని ఓ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన రామ్ చరణ్, ఉపాసన... తమ ముద్దుల తనయ క్లీంకారతో కలిసి సందడి చేశారు. అక్కడి జంతువులను ఆసక్తిగా తిలకించారు. కంగారూ పిల్లను క్లీంకారకు చూపించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలను ఉపాసన సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# ఆస్ట్రేలియాలో వన్యప్రాణులతో రామ్ చరణ్, ఉపాసన..

# రొమాంటిక్ కామెడీ మూవీగా రాజసాబ్

## చిత్ర విశేషాలు పంచుకున్న మాళవిక



వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో సిద్ధమవుతోన్న ఈ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమారి తదితరులు ఆడి పాడనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి మాళవిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన తాజా చిత్రం 'యుధ్రా' ప్రచారంలో పాల్గొన్న ఆమె 'రాజాసాబ్' షూటింగ్‌పై ఓ అప్‌డేట్ ఇచ్చారు. రాజాసాబ్ రొమాంటిక్ కామెడీగా రానుంది. నేను ఈ చిత్రంతో తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టబోతున్నందుకు ఆనందంగా ఉంది. ఇప్పటివరకు సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూశాను. ఇందులో నా పాత్రకు ప్రాధాన్యం ఉంది. ఇలాంటి సినిమాలో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఇది ముస్తాబవుతోంది. ప్రస్తుతం సగం షూటింగ్ పూర్తయింది. ప్రభాస్ ఇంటి భోజనానికి ఎవరైనా ఫిదా కావాల్సిందే. భోజనమంటే ఏదో ఒక కర్రీ, బిర్యానీ తెప్పించడం కాదు.. ఏకంగా పెద్దపెద్ద పాత్రల్లో ఒక గ్రామానికి సరిపోయేంత ఆహారాన్ని ఏర్పాటుచేస్తాడు. ఇప్పటివరకు నేను అలాంటి రుచికరమైన ఆహారాన్ని తినలేదు అంటూ ప్రభాస్‌పై మాళవిక ప్రశంసలు కురిపించారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. యూవీ క్రియేషన్స్ పతాకంపై ఇది రానుంది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో హారర్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు టాక్. ఇప్పటివరకూ ప్రభాస్ చేయని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. అంతేకాదు, మూవీ విజువల్ వండర్‌లా ఉంటుందని నిర్మాత ఓ సందర్భంలో తెలిపారు. 'బాహుబలి' తర్వాత భారీ బ్జడెట్ చిత్రాల్లో కనిపించిన ప్రభాస్ పాత్ర ఇందులో రిఫ్రెషింగ్ ఉంటుందని, అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ సినిమా వచ్చే ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613